ఉత్తమ సేవలకు 'కన్స్యూమర్ ఫీడ్ బ్యాక్ సెల్'

టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 31 : టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడానికి 'కన్స్యూమర్ ఫీడ్ బ్యాక్ సెల్' ను కొత్తగా ఏర్పాటు చేశామని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. మార్చిలో వివిధ క్యాటగిరీలో రిలీజ్ చేసిన కొత్త సర్వీసుల్లో ర్యాండమ్‌గా రోజుకు 60 మంది వినియోగదారులకు ఫోన్ చేసి సకాలంలో కనెక్షన్ రిలీజ్ చేశారా? అధికారుల ప్రవర్తన ఎలా ఉంది? ఫిర్యాదుల పరిష్కారం, అవినీతి చర్యలు అనే నాలుగు పారామీటర్లపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని తెలిపారు. ఇలా ప్రతి నెలా దాదాపు 1,800 మంది వినియోగదారులతో మాట్లాడుతామని చెప్పారు. నాలుగు పారామీటర్ల ఆధారంగా సంబంధిత అధికారులకు (ఓ అండ్ ఎం స్టాఫ్, సెక్షన్ ఆఫీసర్లు) రేటింగ్ నిర్ణయించి' కన్స్యూమర్ సర్వీస్ ఎక్స్‌లెన్స్' అవార్డు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకోసారి వారు చేసిన ఉత్తమ సేవల ఆధారంగా ఈ అవార్డు అందిస్తామని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వార్షిక అవార్డులూ ఇస్తామన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడానికి వారి ఫీడ్ బ్యాక్ తీసుకొని, మళ్లీ ఆ సమస్య పునరావృతం కాకుండా చూడడానికి ఆస్కారం ఉంటుందన్నారు.

జాతీయ పక్షిని కాపాడిన రైతు

జాతీయ పక్షి నెమలిని అటవీ అధికారులకు అప్పగిస్తున్న రైతు కిరణ్

కమలాపూర్, మార్చి 31 : మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన రైతు పుల్ల కిరణ్ జాతీయ పక్షిని కాపాడాడు. సోమవారం కిరణ్ వ్యవసాయ బావి వద్దకు వెళ్తుండగా నిస్సహాయ స్థితిలో పొదల్లో కొట్టుకుంటున్న నెమలిని కాపాడి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. జాతీయ పక్షిని కమలాపూర్‌కు తీసుకురాగా, సీఐ హరికృష్ణ వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం నెమలిని అటవీశాఖ బీట్ అధికారి అశోక్‌కు అప్పగించారు.

ఆత్మకూరు : హౌసుబుజుర్గు మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

హనుమకొండ చౌరస్తా : పెద్దమ్మగడ్డ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న మత పెద్దలు

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

దామెర : సైలానీబాబా దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

బొక్కలగడ్డ ఈద్గా వద్ద అలయ్‌బలయ్ తీసుకుంటున్న చిన్నారులు

నమస్తే నెట్‌వర్క్, మార్చి 31 : జిల్లాలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండలోని పెద్దమ్మగడ్డ హుస్సేని ఆలమ్ దర్గాలో ముస్లింలు అలయ్ బలయ్ తీసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నయీముద్దీన్, మౌలానా ఖాజా మొయినుద్దీన్ ప్రార్థనలు చేశారు. బొక్కలగడ్డ ఈద్గాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రార్థనలు చేశారు. ఆత్మకూరు మండలంలోని హౌసుబుజుర్గు, కటాక్షపురం, నీరుకుళ్ల, అక్కంపేట, గూడెప్పాడ్, ఆత్మకూరు గ్రామాల మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. మాజీ సర్పంచ్ రబీయా బీ హుస్సేన్ ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మసాగర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలోని రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఐనవోలులో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ కో ఆప్షన్ మాజీ మెంబర్ ఉస్మాన్ అలీ, మండల కో ఆప్షన్ మాజీ మెంబర్ గుంషావళి పాల్గొన్నారు. దర్గా కాజీపేటలో పీఠాధిపతి ఖుస్రుపాషా ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో ఎస్సైలు లవన్‌కుమార్, శివకృష్ణ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సైలు రామారావు, కనుకచంద్రం, రమేశ్ ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు చేపట్టారు. పరకాల ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. దామెర మండలంలోని ఓగులాపురం సైలానీబాబా దర్గాలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా పీఠాధిపతి సైలానీబాబాకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పరకాల ఏసీపీ సతీశ్‌బాబు దర్గాలో ప్రార్థనలు చేశారు. మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, సయ్యద్ అక్తర్ పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన సీపీ..

సుబేదారి : రంజాన్ సందర్భంగా హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈద్గా వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించడంతో పాటు రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా జరగడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సతీశ్ ఉన్నారు.

విద్యార్థులపై లాఠీచార్జి, అరెస్టులను ఖండించండి

సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారావు

హనుమకొండ చౌరస్తా, మార్చి 31 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడమే కాకుండా, హాస్టల్స్‌లోకి చొరబడి అక్రమంగా అరెస్ట్ చేసిన పీడీఎస్‌యూ హెచ్‌సీయూ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి భీమ్‌సేన్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ రావు డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో వరంగల్ గ్రేటర్ అధ్యక్షుడు వినయ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హెచ్‌సీయూకు సంబంధించిన 400 ఎకరాల భూమిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అప్పగించాలనే దుర్మార్గపూరిత చర్యలకు పాల్పడుతున్నదన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై హైకోర్టు, ప్రజలు, ప్రతిపక్షాలు స్పందించాలని కోరారు.

ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన బీసీ నాయకులు

కాజీపేట నుంచి ఢిల్లీకి తరలివెళ్తున్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు

కాజీపేట, మార్చి 31 : బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బృందం ప్రతినిధులు, బీసీ సంఘాల నేతలు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 2న జరిగే ధర్నాకు కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి రైలులో సోమవారం వేర్వేరుగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఫోరం జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ వేర్వేరుగా మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ ఇటీవల శాసనసభ బిల్లును ఆమోదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో ప్రకాశ్, శ్రీనివాస్, రాజ్ గోవిందు, ఉపేందర్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, తమ్మల శోభారాణి, బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి ఉన్నారు.

రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మణికంఠ

మణికంఠను అభినందిస్తున్న న్యాయవాదులు

నయీంనగర్, మార్చి 31 : గౌడ్ న్యాయవాదుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా హనుమకొండకు చెందిన మణికంఠను నియమించారు. గౌడలకు సంబంధించిన కార్యక్రమాలను సోషల్ మీడియాలో చురుకుగా ప్రచారం చేయడంతో న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ సోమవారం మణికంఠను సన్మానించారు. కార్యక్రమంలో మార్క విజయ్, శ్రీనివాస్, కిషన్ కుమార్, హరీశ్, రమేశ్, బూర విద్యాసాగర్, రత్నమాల, రాజమొగిలి పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

కమలాపూర్, మార్చి 31 : మండలంలోని ఉప్పల్ రైల్వే గేట్ సమీపంలో కారును ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టినట్లు ఎస్సై వీరభద్రరావు సోమవారం తెలిపారు. సిరిసిల్లకు చెందిన సుల్తాన్ ఎల్లయ్య అనే ఉపాధ్యాయుడు కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప దేవాలయానికి కారులో బయలుదేరాడు. ఉప్పల్ రైల్వే గేట్ వద్ద కారు ఆపి రామప్పకు దారి అడుగుతుండగా హుజూరాబాద్ నుంచి పరకాల వెళ్తున్న బస్సు వెనుక నుంచి ఢీకొన్నది. దీంతో కారు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ మంతెన శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై వెల్లడించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

రాజీవ్ యువ వికాసం పథకంపై వీసీ

జిల్లా నుంచి హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 31 : రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నదని, అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలతో కలిసి డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్‌రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు పాల్గొన్నారు.

4న పరకాలలో జాబ్ మేళా

పరకాల, మార్చి 31 : ఈ నెల 4న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జాబ్‌మేళాకు నిరుద్యోగులు రెజ్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలన్నారు.

భద్రకాళీకి లక్ష పుష్పార్చన

భద్రకాళీ అమ్మవారికి చామంతులతో లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకులు

వరంగల్, మార్చి 31 : భద్రకాళీ అమ్మవారికి లక్ష పూలతో అర్చన చేశారు. వసంత నవరాత్రుల ఉత్సవాల రెండో రోజు సోమవారం ఉదయం సుప్రభాత సేవలు, నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం లక్ష తెల్ల చామంతి పూలతో అర్చన నిర్వహించారు. అమ్మవారిని భక్తులతో పాటు దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ దుర్గాప్రసాద్, డీఈ రమేశ్‌బాబు, ఏఈ వీరచందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లక్షా పుష్పార్చన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు, అర్చకులు నర్సింహమూర్తి, వెంకట నాగరాజుశర్మ, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జానకీ వల్లభునిగా సీతారామస్వామి అలంకరణ

హనుమకొండ చౌరస్తా, మార్చి 31 : చారిత్రక రుద్రేశ్వరాలయంలో శివప్రీతికరమైన సోమవారం 2వ రోజు నూతన సంవత్సరాది ప్రారంభం సందర్భంగా 121 మంది పుణ్య దంపతులు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వర్తించుకున్నారు. అనంతరం విష్ణు ఆలయంలో శ్రీరామకల్యాణ బ్రహ్మోత్సవాల 2వ రోజు స్వామి వారిని జానకీ వల్లభునిగా అలంకరించారు. ఈవో అనిల్‌కుమార్, ప్రధాన అర్చుకుడు గంగు ఉపేంద్రశర్మ, అర్చకులు మణికంఠశర్మ, ప్రణవ్, సందీప్‌శర్మ, సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-332491

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలి

- నగరంలో డీవైఎఫ్ఐ, పీడీఎస్‌యూ, డీఎస్ఏ నాయకుల ఆందోళన
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

హనుమకొండ చౌరస్తా : కేయూ రెండో గేట్ ఎదుట ఆందోళన చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 31 : కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని వేలం వేయడం ఆపాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ భూములను వేలం వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తున్నదని, నిరసన తెలిపే హక్కును నొక్కిపడేసేందుకు ప్రయత్నిస్తున్నదని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారని, ప్రభుత్వ భూమి ఎక్కడ లేదా? విశ్వవిద్యాలయాలకు కేటాయించిన చోటే ఉందా? అని తిరుపతి ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, సన్నీ, రమణారెడ్డి, రమేశ్, శ్రీకాంత్, చంటి పాల్గొన్నారు.

భూముల ఆక్రమణ నిలిపివేయాలి..

హెచ్‌సీయూకు సంబంధించిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. డీఎస్ఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ఆర్ట్స్‌కాలేజీ ఎదుట వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలకులు ఏడాదిన్నరగా విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, ప్రతిష్టాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. వెంటనే భూముల అమ్మకం మానుకోవాలని హెచ్చరించారు. వరుస సెలవుల సమయంలో జీవవైవిధ్యం కలిగిన భూములు, గచ్చిబౌలి అడవులను ధ్వంసం చేయడం అత్యంత అమానుషమని, మరోవైపు భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని శాంతియుత నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసు బలగాల ద్వారా దాడి చేయించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యగా డీఎస్ఏ భావిస్తున్నదన్నారు. విద్యార్థులు లేవనెత్తుతున్న అంశాలపై యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ముకాయడమేనన్నారు. రాష్ట్ర కో కన్వీనర్ గణేశ్ మాట్లాడుతూ.. సీఎంను పెద్దమ్మతల్లి జూబ్లీహిల్స్ ఇంటికే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు శివ, కృష్ణ, సంజయ్, మహేశ్, వంశీ పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం..

హనుమకొండ : భూమి వేలాన్ని వ్యతిరేకిస్తూ అదాలత్ జంక్షన్ వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేశ్ మాట్లాడుతూ.. దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలం వేయడమంటే యూనివర్సిటీల పతనాన్ని కోరుకున్నట్టే అని మండిపడ్డారు. అమ్మాయిలపై కూడా లాఠీచార్జీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేసి వారిపై మోపిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు రాజేశ్, అనిల్, పవన్, సాయి, రాజేశ్, వెంకన్న పాల్గొన్నారు.

గ్రూప్-1 అధికారిగా సోని ఎంపిక

మల్టీజోన్‌లో 93, రాష్ట్రస్థాయిలో 203వ ర్యాంకు

హనుమకొండ చౌరస్తా, మార్చి 31 : హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌కు చెందిన తోట దామోదర్-జ్యోతిల కుమార్తె సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్-1 జనరల్ ర్యాంకుల జాబితాలో సోని రాష్ట్రస్థాయిలో 203వ ర్యాంకు, మల్టీజోన్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించింది. ఆమె ఢిల్లీలోని జేఎన్‌యూలో ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో పీజీ పూర్తి చేసింది. అప్పటి నుంచి సివిల్స్ ప్రిపరేషన్‌లో ఉంటూ టీజీపీఎస్సీ గ్రూప్స్‌కూ ప్రిపేర్ అయింది. గ్రూప్-4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నది. గ్రూప్-2లోనూ జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్-3లో ఉద్యోగానికి అర్హత సాధించింది. జిల్లాలోని నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందినవీరి కుటుంబం టైలర్స్ స్ట్రీట్‌లో బియ్యం వ్యాపారం చేస్తున్నది. కాగా, గ్రూప్-1 అధికారిగా ఎంపికైన సోనిని పలువురు అభినందించారు.

డబ్ల్యూటీఐటీసీ కార్యదర్శిగా ఈవీ శ్రీనివాసరావు

నయీంనగర్, మార్చి 31 : వరల్డ్ తెలుగు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్(డబ్ల్యూటీఐటీసీ) కార్యదర్శి, సలహాదారుడిగా హనుమకొండకు చెందిన సామాజిక వేత్త ఈవీ శ్రీనివాస్‌ను సంస్థ వ్యవస్థాపకుడు మక్తాలా నియమించారు. తన నియామకానికి సహకరించిన వారికి ఈవీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

హ్యూమన్ రైట్స్ కమిటీ మండల చైర్మన్‌గా నరేశ్

ఆత్మకూరు, మార్చి 31 : కొత్తగట్టు గ్రామానికి చెందిన బోళ్ల నరేశ్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మండల చైర్మన్‌గా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా చైర్మన్ దుబాసి నవీన్ తెలిపారు. కాగా, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నరేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

పేద ముస్లింలకు సరుకుల పంపిణీ

హసన్‌పర్తి, మార్చి 31 : మండల కేంద్రంలోని పేద ముస్లింలను 66 డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కుమార స్వామి, రాంచంద్రారెడ్డి, హరిశంకర్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆవిర్భావ సభకు నాయకులు

ఆత్మకూరు, మార్చి 31 : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆవిర్భావ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి తరలి వెళ్లారు. డీఎస్పీ జిల్లా కన్వీనర్ మైదం రవి, మండల నాయకులు క్రాంతి రాజ్, తిరుపతి, రాజు, దిలీప్, ప్రవీణ్, కానీ, సూర్యం పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందిస్తున్న ఎంపీ కావ్య

హనుమకొండ, మార్చి 31 : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కుటుంబ సభ్యులకు వరంగల్ ఎంపీ కడియం కావ్య రూ.5 లక్షల ఎల్‌వోసీ అందజేశారు. హనుమకొండ రెడ్డికాలనీకి చెందిన ఎండీ నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్‌కు వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్‌వోసీని ఎంపీ సోమవారం హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

వృద్ధుడిని చేరదీసిన ఆశ్రమ నిర్వాహకులు

నయీంనగర్, మార్చి 31 : ఎల్కతుర్తి రోడ్డులో ఓ వృద్ధుడు ఒంటరిగా ఉండడాన్ని గమనించిన స్థానికులు పలివేల్పుల రోడ్డులోని లార్డు ఆశ్రమ నిర్వాహకుడు నరేశ్‌కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ఆశ్రమానికి తీసుకువచ్చారు. అతడి పేరు లక్ష్మయ్య అని మాత్రమే చెబుతున్నాడని, ఎవరైనా మతిస్థిమితం లేని వారు కనిపిస్తే స్థానికులు తమను సంప్రదించాలని నరేశ్ కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మార్చి 31 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమిడి, బాలసముద్రం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు సోమిడి, జూబ్లీమార్కెట్, మహంకాళి డీటీఆర్, తిలక్‌నగర్, పద్మాక్షికాలనీ, శివముక్తిధామం, రామకృష్ణకాలనీ, రాజ్‌పుత్‌వాడ, మల్లికాంబ ఏరియా, జయా కాలేజీ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

వైభవంగా ఈశ్వర్- గంగోర్ వేడుకలు

కాజీపేటలో శివ-పార్వతి ప్రతిమలతో ర్యాలీగా బయలు దేరిన మార్వాడీ మహిళలు

కాజీపేట, మార్చి 31 : రాజస్థానీ (మార్వాడీ) మహిళలు తమ భర్తల క్షేమాన్ని కోరుతూ సోమవారం రాత్రి కాజీపేట పట్టణంలో ఈశ్వర్-గంగోర్ వేడుకలు నిర్వహించార